సాక్షి అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం । 4 । ఫిబ్రవరి । 2024



పీహెచ్‌సీకి వితరణ

తులసిపాక పీహెచ్‌సీకి వైద్య పరీక్షల పరికరాలను స్మారిటన్స్ ఫర్ ది నేషన్ స్వచ్ఛంద సంస్థ అందజేసింది. 8లో



వైభవుడికి సుప్రభాత సేవ

విశాఖ నగరంలోని కప్పరాడ వైభవ వేంకటేశ్వర స్వామి వారికి సుప్రభాత సేవ ఘనంగా నిర్వహించారు.



ఘనంగా నిత్య కల్యాణం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వావారి నిత్య కల్యాణం శనివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు.

న్యూస్‌రీల్

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అడ్డతీగల: జాతీయ రహదారి 516ఇ విస్తరణ పనుల్లో భాగంగా ఆదివారం నాలుగు మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు రంపచోడవరం ట్రాన్స్‌కో ఈఈ ఎండీ యూసఫ్ తెలిపారు. అడ్డతీగల, గంగవరం, రాజవొమ్మంగి, వై.రామవరం మండలాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ సరఫరా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు సమస్యను గుర్తించి సహకరించాలని ఈఈ కోరారు.

చింతపల్లి ఏపీవో బదిలీ

చింతపల్లి రూరల్: చింతపల్లి ఉపాధి హామీ పథకం ఏపీవో కొండబాబును జి.మాడుగుల ఏపీవోగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఇక్కడ ఇన్‌చార్జి ఏపీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న లక్ష్మీనారాయణ మూర్తికి పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

మారేడుమిల్లి : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సత్యసాయి కమ్యూనిటీ హాల్ వద్ద ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి సభ్యుడు పుచ్చల గురునాథరెడ్డి తెలిపారు. ఈ వైద్య శిబిరానికి రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ వైద్యులు హాజరై పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రతి నెలా మొదటి ఆదివారం గ్రామంలో ఉచిత వైద్యశిబిరం జరుగుతుందన్నారు. మండల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రాజవొమ్మంగిలో వర్షం



కురుస్తున్న వర్షం

రాజవొమ్మంగి: మండలకేంద్రం రాజవొమ్మంగిలో శనివారం సాయంత్రం ఆకాశం మేఘావృతమై వర్షం కురిసింది. వారపు సంత కావడంతో రోడ్లపైకి వచ్చిన జనం ఇబ్బందులు పడ్డారు. మండలంలో వేసవి పంటగా సాగుచేస్తున్న బర్లీ పొగాకుకు ఉపయోగకరమని రైతులు తెలిపారు.

'భోజన' పథకానికి బియ్యం సరఫరా చేయాలి

గూడెంకొత్తవీధి: మండలంలోని 12 పాఠశాలలకు మూడు నెలలుగా మధ్యాహ్న భోజన పథకం బియ్యం రావడం లేదని కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు ఫిర్యాదు చేశామని ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘ మండల అధ్యక్షురాలు కె.కుమారి తెలిపారు. బియ్యం ఇవ్వాలని అనేక సార్లు ఎంఈవోను, తహసీల్దార్‌ను కలిసినా చర్యలు శూన్యమన్నారు. ఈ సమస్యపై ఫిర్యాదు ఇవ్వడంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారన్నారు. అప్పటికీ సమస్య పరిష్కారం కాకుంటే ఆందోళన చేస్తామని ఆమె పేర్కొన్నారు.

విజృంభిస్తున్న చలిగాలులు



పాడేరు రోడ్డులో దట్టంగా కురుస్తున్న మంచు

సాక్షి,పాడేరు: జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. చలిగాలులు విజృంభిస్తున్నాయి. శనివారం చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానంలో 12.5డిగ్రీలు, పాడేరు మండలం మినుములూరులో 13డిగ్రీలు, అరకులోయ కేంద్ర కాఫీ బోర్డులో 14 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సాయంత్రం ఐదు గంటల నుంచి చలిగాలుల తీవ్ర నెలకొంది.

ఇంటి వంటను మరిపించేలా..

- అమ్మచేతి కమ్మదనంలా గోరుముద్ద
- విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు ఆరోగ్యం
- రుచికరంగా రాగి జావ
- రోజుకొక వంటతో విద్యార్థులకు భోజనం

గత ప్రభుత్వ హయాంలో ప్రతిరోజూ నీళ్లను తలపించేలా పప్పు.. ఉడికీ ఉడకని కూరలతో పెట్టే మధ్యాహ్న భోజనం తినలేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడేవారు. నేటి పరిస్థితి పూర్తిగా ఇందుకు భిన్నం. 'జగనన్న గోరుముద్ద' పేరుతో రోజుకొక రకం వంటకాలతో రుచికరమైన ఆహారం. ప్రభుత్వ పాఠశాలల్లో పోషకాలతో అందిస్తున్న భోజనం ఇంటి వంటను.. అమ్మ చేతి కమ్మదనాన్ని తలపిస్తోంది.



రాగిజావ తాగుతున్న విద్యార్థులు



మధ్యాహ్న భోజనం తింటున్న విద్యార్థులు

చింతూరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తోంది. గత ప్రభుత్వం హయాంలో ఈ పథకంపై చిత్తశుద్ధి కొరవడటమే కాకుండా పర్యవేక్షణ లోపంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేదికాదు. వండిన పదార్థాలు సైతం నాసిరకంగా ఉండటంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు ఆసక్తి చూపేవారు కాదు.

ప్రత్యేకంగా మెనూ..

ప్రతిపక్ష నేతగా ప్రజాసంకల్ప యాత్రలో పేద విద్యార్థుల ఆకలి బాధలను గమనించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు చేపట్టారు. 'జగనన్న గోరుముద్ద' పేరుతో మధ్యాహ్న భోజన పథకంలో గతంలో ఎన్నడూ లేనంతగా మార్పులు చేశారు. విద్యార్థులకు భోజనంతో పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో పాఠశాలల్లో నూతన మెనూ రూపొందించి అమలు చేస్తున్నారు. దీంతో విద్యార్థులకు ప్రతిరోజు రుచికరమైన ఒక్కో వంటకంతో నాణ్యమైన భోజనం అందుతోంది. పౌష్టికాహారం కోసం మెనూలో భాగంగా వారానికి ఐదుసార్లు కోడిగుడ్లు అందిస్తున్నారు. పాడైన గుడ్లు వినియోగించకుండా వాటిపై గుర్తులు వేస్తూ వస్తువులు నాణ్యతగా ఉండేలా చర్యలు చేపట్టారు.

పర్యవేక్షణతో..

పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకం పర్యవేక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. దీని అమలు బాధ్యతను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించడంతో పాటు విద్యాకమిటీ సభ్యులు, సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ ఆహార పదార్థాలను నాణ్యత పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. వారంతా ఆహారాన్ని పరిశీలించిన అనంతరం విద్యార్థులకు వడ్డించడంతో పాటు మండల విద్యాశాఖాధికారి సైతం ప్రతిరోజూ ఒక పాఠశాలను సందర్శించి ఆహార నాణ్యతను పరిశీలిస్తున్నారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రభుత్వం ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోంది. దీనివల్ల పాఠశాలల్లో భోజనం చేసే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఉపాధ్యాయులు అంటున్నారు.

1,78,128 మంది సద్వినియోగం

జిల్లావ్యాప్తంగా 2,978 పాఠశాలలు ఉండగా వీటి పరిధిలో 1,78,128 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రాథమిక పాఠశాలలు 2,518లో 76,694 మంది, ప్రాథమికోన్నత పాఠశాలలు 170లో 15,699 మంది, ఉన్నత పాఠశాలలు 290లో 85,735 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

డ్రాపౌట్లు తగ్గాయి



జిల్లాలోని పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పకడ్బందీగా అమలు చేస్తున్నాం. దీంతో భోజనం చేసే విద్యార్థులు సంఖ్య పెరిగి డ్రాపౌట్లు తగ్గాయి. పథకం అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రత్యేక పర్యవేక్షణకు చర్యలు చేపడుతున్నాం. పౌష్టికాహారం అందుతుండడంతో పిల్లలు పాఠశాలల్లోనే భోజనం చేసేలా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహిస్తున్నారు.

– బి.గౌరీశంకర్, డీఈవో, పాడేరు

ప్రతిరోజూ మెనూ ఇలా..

- **సోమవారం** : హాట్ పొంగల్, వెజిటబుల్ పలావ్, కోడిగుడ్డు కూర, ఉడికించిన గుడ్డు, చిక్కీ
- **మంగళవారం** : రాగిజావ, పులిహోర, టమాటా పచ్చడి, ఉడికించిన గుడ్డు, దొండకాయ పచ్చడి.
- **బుధవారం** : వెజిటబుల్ బిర్యానీ, ఆలూ కుర్మా, ఉడికించిన గుడ్డు, వేరుశనగ చిక్కీ
- **గురువారం** : రాగిజావ, నిమ్మకాయ పులిహోర, టమాటా చట్నీ, ఉడికించిన గుడ్డు
- **శుక్రవారం** : అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, వేరుశనగ చిక్కీ
- **శనివారం** : రాగిజావ, ఆకుకూర అన్నం, తీపి పొంగలి, పప్పుచారు

రాగి జావ బాగుంది



పాఠశాలలో ప్రతిరోజూ ఉదయం ఇస్తున్న రాగిజావ ఎంతో బాగుంటోంది. రాగిజావను ఎంతో ఇష్టంగా తాగుతున్నాం. రాగిజావ బలాన్ని కూడా ఇస్తుందని మా టీచర్లు చెప్పారు.

– కిలో కావ్య, నాలుగో తరగతి, ఎంపీపీఎస్, చింతూరు

మెనూ ప్రకారం ఆహారం



పాఠశాలలో మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం పెడుతున్నారు. మాకు ప్రతిరోజూ పెడుతున్న ఆహారంలో ఎన్నో పోషకాలు ఉంటున్నాయి. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు

– పట్టాబత్తుల ప్రణతి, ఐదో తరగతి, ఎంపీపీఎస్, చింతూరు

కడుపు నిండా తింటున్నాం



రుచికరంగా పెడుతున్న ఆహారాన్ని కడుపు నిండా తింటున్నాం. ఆహారం కూడా ఇంటివంటలా ఎంతో రుచికరంగా వుంటోంది. మధ్యాహ్న భోజనంలో ప్రతిరోజూ గుడ్డు, చిక్కీ కూడా ఇస్తున్నారు.

– వుయికా సంతోష్, ఐదో తరగతి, ఎంపీపీఎస్, చింతూరు

దాడులకు పాల్పడిన 21 మందిపై కేసు

ఎస్‌ఐ మనోజ్‌కుమార్



ఎర్రబయలులో ధ్వంసమైన ఇంటి పైకప్పు

పెదబయలు: మండలంలోని ఇంజరి పంచాయతీ ఎర్రబయలులో నాలుగు ఇళ్లపై కర్రలు, ఇనుప రాడ్లతో దాడి చేయడమే కాకుండా అడ్డుకున్న వారిని గాయపరిచిన ఘటనలో 21 మందిపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ పులి మనోజ్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్రబయలు గ్రామ సమీపంలో కోడి పందాల శిబిరంపై శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీసులకు సమాచారం అందించారన్న అనుమానంతో సరిహద్దు ప్రాంతానికి చెందిన జి.మాడుగుల మండలం బోయితిల పంచాయతీ గొందిపల్లి, లిచ్చాబు, పెదబయలు మండలం వనగరాయి గ్రామాలకు చెందిన కోడి పందాల నిర్వాహకులు కర్రలు, ఇనుపరాడ్లతో ఎర్రబయలు గ్రామస్తులపై దాడులు చేశారని ఎస్‌ఐ తెలిపారు. ఆ గ్రామంలో నాలుగు ఇళ్ల పైకప్పులను ధ్వంసం చేశారన్నారు. వారిని అడ్డుకున్న సందర్భంలో జల్లి చిన్నబ్బాయి తలకు గాయమైందని ఎస్‌ఐ తెలిపారు. అక్కడే ఉన్న తాము వెంటనే దౌర్జన్యకారులను అక్కడి నుంచి పంపించినట్టు చెప్పారు. ఈ గొడవకు కారణమైన 21 మందిపై కేసు నమోదు చేశామన్నారు. 2021 నుంచి నెలకొన్న భూవివాదం కూడా ఈ దాడులకు కారణమని ఆయన వివరించారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



రైల్వేట్రాక్ పక్కన మృతదేహం

అనంతగిరి: మండలంలోని కొత్తవలస-కిరండూల్ లైన్ తైడ సమీపంలోని 53/23 కిలోమీటర్ వద్ద శనివారం ఉదయం 11 గంటల సమయంలో గూడ్సు రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ విషయాన్ని ఆర్‌పీఎఫ్ ఏఎస్‌ఐ మోహన్ తెలిపారు. మృతుని వయసు 60 సంవత్సరాలు ఉంటుందన్నారు. తెలుపు షర్ట్, పంచికట్టుకుని, నీలం కలర్ దుప్పటి కప్పుకుని ఉన్నట్టుగా గుర్తించామని ఆయన పేర్కొన్నారు. మృతదేహాన్ని విజయనగరం ఆస్పత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

జలవిద్యుత్ ఉత్పత్తి విధానంపై పుస్తకం

- అవగాహన కల్పించేలా రూపొందించిన ఈఈ లక్ష్మీనారాయణ
- ఆవిష్కరించిన సీలేరు ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ శ్రీధర్



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న చీఫ్ ఇంజనీర్ శ్రీధర్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు

సీలేరు: జలవిద్యుత్ ఉత్పత్తి విధానం, యూనిట్లపై అవగాహన కల్పించేలా సీలేరు ప్రాజెక్ట్ ఈఈ లక్ష్మీనారాయణ రాసిన పుస్తకం భావి తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని జెన్‌కో చీఫ్ ఇంజనీర్ శ్రీధర్ పేర్కొన్నారు. ఆయనతోపాటు జెన్‌కో అధికారులు ఆ పుస్తకాన్ని శనివారం ఆవిష్కరించారు. పుస్తకం రూపొందించిన ఈఈ లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి ఆధారంగా పనిచేసే విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఈ ప్రాంతంలో 70 సంవత్సరాల క్రితమే ఏర్పాటయ్యాయన్నారు. వీటిని స్వదేశీ, విదేశీ పరిజ్ఞానంతో నిర్మించారన్నారు. వీటి పనితీరు, మరమ్మతులపై ఇంజినీరింగ్ అధికారులు అవగాహన పొందేలా అన్ని అంశాలను పొందుపరిచామన్నారు. ఈ పుస్తకం ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈలు, ప్రశాంత్ కుమార్, వెంకటేశ్వరరావు, ఈఈలు ప్రభాకరరావు, బాలకృష్ణ, వరప్రసాద్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహిళలను మోసం చేసింది చంద్రబాబే



ఆసరా చెక్కు అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



సంబరాలకు హాజరైన డ్వాక్రా మహిళలు

- పాడేరు ఎమ్మెల్యే, అరకు పార్లమెంట్ సమన్వయకర్త భాగ్యలక్ష్మి
- ఘనంగా ఆసరా సంబరాలు

గూడెంకొత్తవీధి: డ్వాక్రా అక్కచెల్లెమ్మల రుణాలు మాఫీ చేస్తామని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత మాఫీ చేయకుండా మహిళలను నిలువునా మోసం చేశారని పాడేరు ఎమ్మెల్యే, అరకు పార్లమెంట్ సమన్వయకర్త భాగ్యలక్ష్మి విమర్శించారు. శనివారం మండల కేంద్రం గూడెం కొత్తవీధిలో నిర్వహించిన ఆసరా సంబరాల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జగన్‌హన్‌రెడ్డి 2019లో డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చారన్నారు. గూడెం కొత్తవీధి మండలానికి సంబంధించి 292 గ్రూపులకు చెందిన 2,995 మంది మహిళలకు రూ.1.05కోట్లు జమ చేశారన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన మాటకు కట్టుబడి ఆయన మహిళలకు ఆసరా పేరిట నిధులు వేశారన్నారు. అమలుకు సాధ్యం కాని ఆరు హామీలతో మళ్లీ మహిళలను మోసం చేసేందుకు చంద్రబాబు ఎన్నికలకు వస్తున్నారని విమర్శించారు. ప్రజలు అతని మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. నాటి నేటి పాలనకు మధ్య వ్యత్యాసాన్ని గమనించాలని ఆమె కోరారు. రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఏకమైనా వైఎస్సార్ సీపీ ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు. ఈ పార్టీకి ప్రజలతో పొత్తు ఉంది తప్ప నాయకులతో కాదన్నారు. పేదవాడి బతుకు చిత్రాన్ని మార్చిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.దేశం నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరారు. జెడ్పీటీసీ కిముడు శివరత్నం, ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు, సర్పంచ్ కొర్రా సుభద్ర, ఎంపీటీసీలు నాగమణి, రాజులమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కె రామకృష్ణ, సీలేరు ఎంపీటీసీ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

660 లీటర్ల సారా పట్టివేత

- ఇద్దరి అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు



స్వాధీనం చేసుకున్న సారాతో పోలీసులు

ముంచంగిపుట్టు: ఆంధ్రా ఒడిశా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన జోలాపుట్టులో శనివారం ఉదయం పాడేరు ఎస్ఈబీ పోలీసులు 660 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఈబీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ నాగ రాహుల్ తెలిపారు. మండలంలోని జోలాపుట్టు పంచాయతీ కేంద్రంలో సరిహద్దులో ఉన్న పోలీసు చెక్ పోస్ట్ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా 660 లీటర్ల నాటు సారాను తరలిస్తూ ఇద్దరు పట్టుబడ్డారని ఆయన పేరొర్కన్నారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఆయన పేర్కొన్నారు. సారా తయారు చేసినా, విక్రయించినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇందు కోసం ప్రత్యేక బృందాలను నియమించామన్నారు.

ఆదివాసీల సమస్యలపై జాతీయ ఉద్యమం

భారత ఆదివాసీ పార్టీ జాతీయ అధ్యక్షుడు మోహన్‌లాల్ రోత్

పాడేరు : ఆదివాసీల సమస్యలపై జాతీయ స్థాయిలో ఉద్యమం చేపడతామని భారత ఆదివాసీ పార్టీ జాతీయ అధ్యక్షుడు మోహన్‌లాల్ రోత్ వెల్లడించారు. మూడు రోజుల ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా శనివారం పాడేరు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజన్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు ఢిల్లీ స్థాయిలో భారత ఆదివాసీ పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఏపీలో త్వరలో జరుగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో భారత ఆదివాసీ పార్టీ తరఫున ఏజెన్సీ నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు చర్చిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా భారత ఆదివాసీ పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ కమిటీని ఆయన ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా మొట్టడం రాజాబాబు, జాతీయ ఉపాధ్యక్షుడిగా అరికె నీలకంఠం, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డాక్టర్ పి. రామకృష్ణ, మర్రిచెట్టు పోతురాజు, చెండా మత్స్యరాజు, కిముడు గణేశ్వరరావు, పాయిపల్లి అప్పలరాజు, ఉల్లి సూరిబాబును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భారత ఆదివాసీ పార్టీ ఎమ్మెల్యేలు రాజకుమార్‌రోత్, తవార్ చంద్ దామోర్, ఉమేష్ దామోర్, భారత ఆదివాసీ పార్టీ జాతీయ మీడియా సెల్ అధ్యక్షుడు వినయ్ తడియాడ్ పాల్గొన్నారు.

బైక్‌లు ఢీ.. ఇరువురికి తీవ్ర గాయాలు

రాజవొమ్మంగి: మండలంలోని నెల్లిమెట్ల గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన బైక్‌లు ఢీకొన్న ఘటనలో అదే గ్రామానికి చెందిన చిటికెల అప్పలనాయుడు, ఈ.దుర్గాప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని 108లో స్థానిక పీహెచ్‌సీకి తీసుకువచ్చారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం అందించేందుకు దుర్గాప్రసాద్‌ను ఏలేశ్వరం సీహెచ్‌సీకి, అప్పలనాయుడును కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. అప్పలనాయుడు, దుర్గాప్రసాద్ బైక్‌లపై ఎదురెదురుగా వస్తూ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

అల్లూరి సీతారామరాజు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 85209 24191 కు ఫిర్యాదు చేయండి..
ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెట్ ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ మీకు కావలసిన ఇసుక క్వాంటిటీని నేరుగా ఇసుక రీచ్ వద్ద తగినంత అమౌంట్ చెల్లించి పొందగలరు.
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పాడేరు	రూ. 1,600/-
అరకు వాలీ	రూ. 1,600/-
రంపచోడవరం	రూ. 725/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 93981 89034

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

04-02-2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

వైద్యసేవలు అందేలా చర్యలు

చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య



చింతూరు: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో మెరుగైన వైద్యంకోసం రిఫర్ చేసిన వారిని గుర్తించి వారికి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో డివిజన్లోని పది పీహెచ్‌సీలకు చెందిన వైద్యాధికారులు, సిబ్బంది, ఎంపీడీవోలు, ఏపీవోలతో ఆయన శనివారం వీడియో సమావేశంలో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో ఉంటున్న వారిని త్వరితగతిన గుర్తించి ప్రత్యేక వాహనాలు, అంబులెన్సు ద్వారా తరలించి వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష-2లో వైద్య నిపుణులతో అందించే వైద్యసేవలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో సికిల్ సెల్ పరీక్షలు, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డుల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. గర్భిణులను గుర్తించి వారికి రక్తహీనత రాకుండా తగిన పోషకాహారం ఇవ్వాలన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం ద్వారా మాతా, శిశు మరణాలు తగ్గించవచ్చని పీవో తెలిపారు. ప్రతి గర్భిణికి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం అయ్యేలా క్షేత్రస్థాయి సిబ్బంది అంకితభావంతో పని చేయాలని ఆయన సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పుల్లయ్య, వైద్యాధికారి ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి వితరణ

చింతూరు: తులసిపాక పీహెచ్‌సీకి శనివారం సీబీసీ మిషన్, బ్లడ్ మిక్సర్, డెలివరీ టేబుల్, రెండు బెడ్లను స్మారిటన్స్ ఫర్ ది నేషన్ స్వచ్ఛంద సంస్థ అందజేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో పుల్లయ్య మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజలకు వైద్యం అందించేందుకు సీబీసీ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ మిషన్‌తో పలు వైద్య పరీక్షలు నిర్వహించవచ్చన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు రామ్‌కుమార్‌ను ఐటీడీఏ పీవో కావూరి చైతన్య అభినందించారు. సర్పంచ్ పాయం చంద్రయ్య, వైద్యాధికారి ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఏవో రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

World Cancer day - Advt Feature

క్యాన్సర్ నివారణ సాధ్యమే.. జాగ్రత్తలూ అవసరమే..

– డాక్టర్ రవిశంకర్
ప్రముఖ అంకాలజిస్ట్, ఒమేగా క్యాన్సర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్

క్యాన్సర్‌ను ఎలా నివారించవచ్చును ?

ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రాధాన్యమిస్తూ.. మంచి ఆహారం, శారీరక వ్యాయామాలు అలవాటు చేసుకోవడంతోపాటు, హాని కారకాలు, కాలుష్య కారకాలకు దూరంగా ఉండటం ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యమేనని ప్రముఖ అంకాలజిస్ట్ డా॥ బి.రవిశంకర్ గారు వరల్డ్ క్యాన్సర్‌డే సందర్భంగా తెలియజేశారు. క్యాన్సర్ ప్రాణం తీసే మహమ్మారి. కాకపోతే తొలి రెండు దశల్లోనే దీన్ని గుర్తించాలి. మూడు, నాలుగో దశలకు వెళ్లిందంటే ప్రాణాలకు రిస్క్ తెచ్చుకున్నట్లు అవుతుంది. ముఖ్యంగా నాలుగో దశకు మహమ్మారి విస్తరిస్తే దాన్నుంచి బయటపడటం చాలా కష్టం. అందుకే ప్రతి ఒక్కరూ క్యాన్సర్‌ను మొగ్గలోనే తుంచివేసేందుకు ప్రయత్నించాలని తెలిపారు.

క్యాన్సర్‌కు దారితీసే కారణాలు ఏమిటి?

క్యాన్సర్‌ను జన్యుసంబంధ, జీవన శైలి, పర్యావరణ అంశాలు ప్రభావితం చేస్తాయి. క్యాన్సర్‌కు దారితీసే అంశాలలో పొగాకు అలవాటు ఒకటి. ఆల్కహాల్ రెండోది. వీటికి దూరంగా ఉంటే హెడ్ క్యాన్సర్, నెక్ క్యాన్సర్, లంగ్ క్యాన్సర్, లివర్ క్యాన్సర్, బ్లాడర్ క్యాన్సర్‌ను నివారించొచ్చు. శరీర బరువు నియంత్రణ చాలా ముఖ్యమైనది. స్థూలకాయం క్యాన్సర్‌కు కూడా కారణమవుతుందన్నది వైద్యుల హెచ్చరిక. కనుక బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ)ను 18.5-24.9 మధ్య కట్టడిచేయాలి. ఆహారంలో పండ్లు, కూరగాయలు కలిపి మూడింట రెండొంతుల పరిమాణాన్ని తీసుకోవాలి. మిగిలిన ఒక భాగం కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే రైస్ వంటి వాటికి చోటు ఇవ్వొచ్చు. కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు ఉండే ముడి ధాన్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పీచు ఉండే పదార్థాలు మంచివి.

మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అంటే ఏమిటి?

రొమ్ము క్యాన్సర్ అనేది ఒక వ్యాధి, దీనిలో రొమ్ములోని కణాలు నియంత్రణ లేకుండా పెరుగుతాయి. వివిధ రకాల రొమ్ము క్యాన్సర్లు ఉన్నాయి. రొమ్ము క్యాన్సర్ రకం రొమ్ములోని ఏ కణాలు క్యాన్సర్‌గా మారుతుందో దానిపై ఆధారపడి ఉంటుంది. రొమ్ము క్యాన్సర్ రొమ్ము యొక్క వివిధ భాగాలలో ప్రారంభమవుతుంది. రొమ్ము మూడు ప్రధాన భాగాలతో రూపొందించబడింది. లోబుల్స్, నాళాలు మరియు బంధన కణజాలం. లోబుల్స్ అంటే పాలను ఉత్పత్తి చేసే గ్రంథులు, నాళాలు చనుమొనకు పాలను తీసుకువెళ్లే గొట్టాలు. బంధన కణజాలం (ఇది పీచు మరియు కొవ్వు కణజాలంతో కూడి ఉంటుంది) ప్రతిదానిని చుట్టుముడు తుంది మరియు కలిగి ఉంటుంది. చాలా రొమ్ము క్యాన్సర్లు నాళాలు లేదా లోబుల్స్‌లో ప్రారంభమవుతాయి. రొమ్ము క్యాన్సర్ రక్త నాళాలు మరియు శోషరస నాళాల ద్వారా రొమ్ము వెలుపల వ్యాపిస్తుంది. రొమ్ము క్యాన్సర్ శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించినప్పుడు, అది మెటాస్టాసైజ్ చేయబడిందని చెబుతారు.

రొమ్ము క్యాన్సర్ సంకేతాలు ఏమిటి?

రొమ్ము లేదా అండర్ ఆర్మ్ (చంక)లో కొత్త గడ్డ, రొమ్ము భాగం గట్టిపడటం లేదా వాపు, రొమ్ము చర్మం చికాకు లేదా డింప్లింగ్, చనుమొన ప్రాంతంలో లేదా రొమ్ములో ఎరుపు లేదా పొరలుగా ఉండే చర్మం, చనుమొనను లాగడం లేదా చనుమొన ప్రాంతంలో నొప్పి, రక్తంతో సహా తల్లిపాలు కాకుండా నిపుల్ డిశ్చార్జ్, రొమ్ము పరిమాణం లేదా ఆకృతిలో ఏదైనా మార్పు, రొమ్ములోని ఏదైనా ప్రాంతంలో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. రొమ్ము క్యాన్సర్‌ను తేలిగ్గా గుర్తించవచ్చు. తమలో అంతకు ముందు కనిపించని గడ్డలు స్పర్శకు తెలుస్తున్నప్పుడు, అవి నొప్పిగా లేనప్పుడు మహిళలు వాటిని నిర్లక్ష్యం చేయకూడదు.



డా॥ బి.రవిశంకర్ (అంకాలజిస్ట్)
MD (CMC Vellore) DNB (RT)
MRCP, ECMO (Med. Onc)
FESTRO (Rad Onc.) PDCR, OCTT, MBA
Managing Director: OMEGA Hospitals

లంగ్ క్యాన్సర్ అంటే ఏమిటి?

ఊపిరితిత్తులలో నియంత్రణ లేని కణితులు ఏర్పడినప్పుడు దానిని ఊపిరితిత్తుల క్యాన్సర్ అంటారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ పురుషులలో అత్యధికంగా గుర్తించబడిన రెండవ క్యాన్సర్ మరియు మరణాలకు ప్రధాన కారణం. ఊపిరితిత్తుల క్యాన్సర్ రేటు జాతీయంగా తగ్గుతు న్నాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు సిగరెట్ తాగడం మొదటి కారణం. ఊపిరితిత్తుల క్యాన్సర్ ఇతర రకాల పొగాకును ఉపయోగించడం ఇంట్లో లేదా కార్యాలయంలో ఆస్బెస్టాస్ లేదా రాడాన్ వంటి పదార్థాలకు గురికావడం మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క కుటుంబ చరిత్రను కలిగి ఉండటం వలన కూడా సంభవించవచ్చు. మన రోగనిరోధక శక్తి పొరపాటున మన మీదే దాడి చేయడంవల్ల తలెత్తే జబ్బులు, ఎక్స్‌రేలు, వాతావరణంలో ఉండే రేడియేషన్, అరుదుగా జన్యువులు కూడా ఈ క్యాన్సర్‌కు కారణం కావొచ్చు. ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించి శస్త్రచికిత్స చేయగలిగితే 90శాతం, రెండో దశలో 70 శాతం వరకూ నయం చేయొచ్చని వైద్యులు అంటున్నారు. విడవకుండా దగ్గు, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది, కళ్లెల్లో రక్తం పడటం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, గొంతు బొంగురు పోవటం, ముద్ద మింగడంలో ఇబ్బంది, ఆయాసం, బ్రాంకైటిస్, న్యుమోనియా, జ్వరం, నిస్సత్తువ, కామెర్లు, తలనొప్పి-వాంతి, నాడీ సమస్యలు లాంటి లక్షణాలు ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్నవారిలో కనిపిస్తాయి. నాన్-స్మాల్ సెల్ ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్న వ్యక్తులు శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, టార్గెటెడ్ థెరపీ లేదా ఈ చికిత్సల కలయికతో చికిత్స చేయవచ్చు.

ప్రోస్టేట్ క్యాన్సర్ అంటే ఏమిటి?

ప్రోస్టేట్ క్యాన్సర్ అనేది ప్రోస్టేట్‌లో వచ్చే క్యాన్సర్. ప్రోస్టేట్ అనేది మగవారిలో ఒక చిన్న వాల్‌నట్ ఆకారపు గ్రంధి, ఇది స్పెర్మ్‌ను పోషించే మరియు రవాణా చేసే సెమినల్ ద్రవాన్ని ఉత్పత్తి చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ అత్యంత సాధారణ క్యాన్సర్ రకాల్లో ఒకటి. అనేక ప్రోస్టేట్ క్యాన్సర్లు నెమ్మదిగా పెరుగుతాయి మరియు ప్రోస్టేట్ గ్రంధికి పరిమితం చేయబడతాయి. అక్కడ అవి తీవ్రమైన హాని కలిగించవు. వాటికి తక్కువ చికిత్స లేదా చికిత్స అవసరం లేదు. ఇతర రకాలు దూకుడుగా ఉంటాయి మరియు త్వరగా వ్యాప్తి చెందుతాయి. ప్రారంభ రోగ నిర్ధారణ మరియు చికిత్సతో, ప్రోస్టేట్ క్యాన్సర్ తరచుగా చాలా నయం అవుతుంది. ప్రోస్టేట్ గ్లాండ్ అనేది బ్లాడర్, యురెత్రాకు దగ్గరగా ఉంటుంది. దాంతో ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చినప్పుడు యూరినరీకు సంబంధించిన లక్షణాలను ఎక్కువగా ఎదుర్కొంటారు. ఇదే లక్షణాలు క్యాన్సర్ ప్రారంభ దశలో ఎక్కువగా ఉంటాయి. కాకపోతే ఈ లక్షణాలు అనేవి ట్యూమర్ యొక్క సైజు, లొకేషన్‌పై ఆధారపడి ఉంటాయి. యురినేషన్ సమయంలో ఇబ్బంది, లేక నొప్పిని ఎదుర్కోవడం, యూరిన్‌లో రక్తం రావడం, బ్లాడర్ కంట్రోల్ లేకపోవడం వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ప్రాథమిక స్థాయిలో ఉన్న వారికి సీరమ్ PSA టెస్ట్ (రక్త పరీక్ష) ద్వారా వ్యాధి తొలి దశను గుర్తించవచ్చును, వ్యాధి తీవ్రతను కూడా నిర్ధారించవచ్చును. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. సెల్: 9849123256. ADVT

అల్లూరి టు దెండులూరు..
జగన్ సైన్యం హోరు

ఏలూరు జిల్లా దెందులూరులో జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సభకు కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున జిల్లా నుంచి బయలుదేరి వెళ్లారు. బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా జై జగన్ నినాదాలతో గ్రామాలు మార్మోగాయి.

- మేము సైతం అంటూ జిల్లా నుంచి సిద్ధం సభకు భారీగా తరలి వెళ్లిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- మార్మోగిన జై జగన్ నినాదం



గంగవరం నుంచి సిద్ధం సభకు తరలివెళుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



రేఖపల్లి నుంచి దెందులూరులోని సిద్ధం సభకు పయనమైన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



సిద్ధం సభకు చింతూరు మండలం నుంచి తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఏలూరు సిద్ధం సభకు వెళుతూ పార్టీ క్యాడర్‌తో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంత బాబు



సిద్ధం సభకు తరలి వెళుతున్న తాడేపల్లి పంచాయితీ నాయకులు



సీఎం సభకు బయలుదేరిన గుండాల సచివాలయం పరిధిలోని ముఖ్యనేతలు



అడ్డతీగల సభకు వెళ్తున్న అడ్డతీగల సర్పంచ్ పప్పుల చిట్టమ్మ, వైఎస్ సర్పంచ్ ముప్పన శెట్టి శ్రీను తదితరులు



సభకు బయలుదేరిన రాజవొమ్మంగి మండల నాయకులు, కార్యకర్తలు



కూనవరం మండలం జగ్గవరం సెంటర్ నుంచి తరలి వెళుతున్న నాయకులు, ప్రజాప్రతినిధులు



రంపచోడవరం నుంచి సభకు తరలివెళుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

అడ్డతీగల: సంక్షేమ పథకాలతో సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాభిమానం చూరగొన్నారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంత బాబు అన్నారు. దెందులూరులో జరిగిన సిద్ధం సభకు పార్టీ శ్రేణులతో కలసి ఇరువురు నేతలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అడ్డతీగల మండలంలోని 22 గ్రామపంచాయతీల నుంచి సభకు భారీ ఎత్తు నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

చింతూరు: సిద్ధం సభకు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో తరలివెళ్లారు. చింతూరు, మోతుగూడెం, పేగ, ఏడుగురాళ్లపల్లి, కుమ్మూరు, ఏజీకొడేరు, ముకునూరు తదితర పంచాయతీల నుంచి తొమ్మిది బస్సుల్లో వెళ్లిన నాయకులు సభలో పాల్గొన్నారు. సభకు వెళ్లిన వారిలో ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీపీలు మేడేపల్లి సుధాకర్, యడమ అర్జున్, సొసైటీ చైర్మన్ శ్యామల విజయ్‌రెడ్డి, కోట్ల కృష్ణ, వైఎస్సార్‌సీపీ చింతూరు మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, నాయకులు ఉన్నారు.

గంగవరం: మండలం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు సిద్ధం సభకు తరలి వెళ్లారు. సభకు వెళ్లిన వారిలో ఎంపీపీ కృష్ణారెడ్డి, గంగాదేవి, పీటీసీ సభ్యులు వెంకటలక్ష్మి, పద్మావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అప్పలరాజు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పావని, ముల్లేరు సొసైటీ డైరెక్టర్ పండా సిద్ధార్థ దొర, డీసీసీబీ మాజీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

వీఆర్‌పురం: దెందులూరులో జరిగిన సిద్ధం సభకు మండలం నుంచి ఏడు బస్సుల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. రేఖపల్లిలో మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగులు,ముత్యాల మురళి,జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ బొడ్డు సత్యనారాయణ, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానెటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, నాయకులు రేవు బాలరాజు, మాచర్ల వెంగళరావు, మామిడి బాలాజి, చీమల కాంతారావు, మోడెం నరేష్, ముత్యాల జయరాజ్, కడుపు సాయి, బొర్రా సాయి, జొన్నాడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : దెందులూరులో నిర్వహించిన సిద్ధం సభకు మండలం నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మండంలోని 12 పంచాయతీల నుంచి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీగా తరలివెళ్లారు.

ఎటపాక: మండలంలోని 14 గ్రామ సచివాలయాల పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు తెల్లవారు జామునే బస్సుల్లో బయలుదేరారు. జై జగన్, జై వైఎస్సార్‌సీపీ నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు.

కూనవరం: మండలం నుంచి ఎనిమిది బస్సులు, మూడు కారుల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, మేరుకులం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ దీకొండ గంగాధర్, మాజీ వైఎస్ ఎంపీపీ గుజ్జా బాబు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఇంటి పూర్ణానందం, సొసైటీ అధ్యక్షుడు నోముల కొండలరావు, ఎస్.పాపారావు, దివాకర్, భరతమూర్తి, కొమ్మాని మోహన్‌రావు, శామంతుల వెంకన్న, శ్రీను తదితరులు తరలి వెళ్లారు.

రాజవొమ్మంగి: మండలం నలుమూలల నుంచి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శింగిరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో 12 బస్సుల్లో ఎనిమిది వందల మందికి పైగా అభిమానులు ఏలూరు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏ గ్రామంలో చూసినా నాయకులు, కార్యకర్తలతో సందడి నెలకొంది.

రంపచోడవరం: సిద్ధం సభకు మండలం నుంచి భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. రంపచోడవరం నుంచి ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, సచివాలయ కన్వీనర్ పండా రామకృష్ణదొరల ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సభకు తరలివెళ్లారు. పోక్సుపేట నుంచి పండా నాగన్నదొర ఆధ్వర్యంలో కార్యకర్తలు సభకు తరలివెళ్లారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

DISTANCE EDUCATION

■ పారామెడికల్ అల్, సిద్ధ, నేచురోపతి, యోగా పంచకర్మ, యునాని ELe.Homeo ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, ఫైర్ & సేఫ్టీ, హోటల్ మేనేజ్‌మెంట్, గోల్డ్ ఎప్రైజర్, ఫిషరీ, www.bssve.in అన్ని కోర్సులకు. ఫోన్: 99639 78632 [V- 2350]

Real Estate

COMMERCIAL FOR SALE

■ Very Good Commercial Show Room Land NH-16 Facing 4.06 Aceras Beside COCO Farms Gollaprolu E.G. Dist. Ph : 98481 94304 [V-903]

FLAT FOR SALE

■ 3BHK 5 Floor Building, Each Floor 1900 Sft. East Facing, Near NAD Junction Walkable Distance. Contact : 93462 95717 [V- 797174]

■ 1050 + 60 Sft. New 2BHK E/F 3rd Floor Ramadevi Nilayam Apt. Teachers Layout, Water Tank, Sujathanagar. Ph : 94923 33678, 63009 38483 [V- 797172]

■ 3BHK, 1300 Sft. Flat. W/F, G/F, Lift & Car Parking Seethammadhara, Vizag, Posh area, Main Road, No Brokers. Ph : 98481 99401 [V- 11634]

■ 2BHK 840 Sft. E/F, Group House, Lift, 2nd Floor, Fully Furnished for Sale. 80 Feet Road, Thatichetlapalem. Ph : 99664 83232 [V- 3357]

■ పెందుర్తి మహిళా ప్రాంగణం అఖిలేశ్వరి హాస్పటల్ దగ్గర 2BHK 990 Sft వాస్తు, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, NE కార్నర్, 40' రోడ్స్, నార్త్, ఈస్ట్ ఫేసింగ్, HDFC లోన్స్. ఫోన్: 92466 28802, 93965 58800 [V- 6388]

■ లంకెలపాలెం RK లేఅవుట్, 2BR, 925 Sft వాస్తు, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, ఈ నెల ఆఫర్ GST మినహాయింపు, కార్ పార్కింగ్, లిఫ్ట్, HDFC లోన్స్. ఫోన్ : 93965 58800, 92466 28802 [V- 6389]

■ Ready to Occupy 2 BHK 1085 Sft. North Facing in 3rd Floor Along with Complete wood Work, Car Parking Availabe. Chinamushidiwada, Visakhpatnam. Ph : 89785 68370, 88280 14226 [V-11836]

■ 3BHK, 4 Bath, Pooja, Store 1510 Sq.ft. Car Parking, East Facing 100% Vastu 5 year Old In RTC Colony, Near to Bus Depot, Madhurawada, Vizag. Cont : 93930 03003 [V-11595]

■ 2BHK, 760Sft, E/F, 1st Floor, 2Wheeler Parking, with cupboards 13yrs old, Near NH-5, Lakshminagar, Marripalem, Rs.36Lakhs. 9296253753 [G-8185]

■ 1065 sft, 1125 sft 2BHK PM Pelom Last bus stop 1495 sft Gayatri College, Backgate Cont: 9440129192, 9908718999 [T-777470]

■ Flat For Sale East Point Colony Abhimanyu Apartments, 3 BHK, 1200 sft, Recently Renovated, Near Sai Baba Temple. PH: 7675878612 [HA-8729]

HOUSE FOR SALE

■ పెందుర్తి జుత్తాడ & అక్కిరెడ్డిపాలెంలో G+3 (గ్రూప్ హౌస్) N/F, 1200 Sft 30 ఫీట్‌రోడ్ కార్ పార్కింగ్ సి.సి.కెమెరాలు బ్యాంక్‌లోన్ సదుపాయం NH-16 దగ్గరలో. ఫోన్: 99493 47651, 85229 04114 [V-797170]

■ 42 లక్షలకే 2 BHK ఇండిపెండెంట్ ఇల్లు 20 లక్షలకే గ్రూప్‌హౌస్ ప్లాట్లు 5 లక్షలకే స్థలాలు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం సిటీలకు దగ్గరలో : 76619 73283, 83744 82518 [V-786711]

■ Indp Old House 303 Sq.yards at MVP Colony, Commercial & Residential Purpose Also. Contact: 9848728359, 8639037730. [HA-13308]

■ PM Palem, HB Colony SFS - MIG-80 N/F Independent House For 223 sq.yards, (33x60'). Ph: 8985069999, 9490195934 [HA-13033]

LAND FOR SALE

■ 31cents Northeast two road corner for sale near Anakapalli golagam. 1.8km from Highway. Contact 9573295662, 9000816311 [HA-08792]

www.sakshi.com

LAND FOR DEVELOPMENT

■ గజపతినగరం (VZM) NH-43 హైవేకు 100 మీటర్లు దూరంలో 71 సెంట్లు ఇండ్ల స్థలం డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. సంప్రదించండి : 83176 43885 [V-797161]

PLOT FOR SALE

■ 195 గజాలు స్థలం అమ్మబడును. బొంతువారి వీధి, 1వ వార్డు, 1వ బ్లాకు, D.No.1-63/1 (ఇంటి ప్రక్క స్థలం) నార్త్ వెస్ట్ కార్నర్ స్థలం, నర్సీపట్నం. ఫోన్: 98492 01511 [V- 791154]

■ 220 Sq.Yds VUDA Approved Plot For Sale at Gudivada Village, Near Avanthi Engg. College, Tagarapuvalasa. Ph : 92900 76667 [V-2383]

■ పరవాడ మండలం, నునపర్తి రోడ్, రావాడ గ్రామంలో 200 గజాలు ఈస్ట్ ఫేసింగ్ వుడా అప్రూవ్డ్ స్థలం అర్జెంటుగా అమ్మకానికి కలదు. ఫోన్: 99896 01514 [V- 2390]

■ NH-16 ఆనందపురం నుండి పెందుర్తి హైవే రోడ్‌లో శొంఠ్యాం దగ్గరలో VUDA అప్రూవ్డ్ 6 లైన్స్ హైవేకి 2వ బిట్‌లో 250 చ॥గ॥ & 150 చ॥గ॥ అమ్మకం. ఫోన్ : 99895 91877, 94934 31577 [V- 797151]

■ కొత్తవలస నుండి 6KM దూరంలో లక్కవరపుకోట గ్రామంలో టీనా గార్డెన్స్‌లో లే అవుట్‌లో 173, 176, 363 గజాలు వెస్ట్ ఫేసింగ్‌లో (30 ఫీట్ రోడ్), గజం : 2999/- మాత్రమే. డైరెక్ట్ పార్టీస్. ఫోన్ : 94402 41936, 83281 97290 [V- 797171]

■ Plot for Sale in Koruwada beside 22D bus, devarapalli Road, Per Sq.yd 7000/-, Clear Titles, 155 Sq.Yds behind Jagananna Colony, For Sale. Cont : 70756 35487, 99121 09876 [V- 796977]

■ GVMC 77 వార్డులో 6 లక్షలకే 111 చ॥గ॥, 150 ప్లాట్స్ గలవు. దగ్గరలో బస్సులు, ఇల్లు అన్ని సౌకర్యాలతో అందుబాటులో EMI కలదు. ఫోన్ : 73864 14017 [V- 796975]

■ 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి మరియు 4 లక్షల 40 వేలకే గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్ : 88852 87788 [V- 797110]

■ గాజువాకకు 18 కి.మీ., దేవాడ పంచాయితీ 2 కి.మీ. GVMC లిమిట్స్‌లో వుడా Sq.yd రూ.5000/-, పంచాయితీ ప్లాట్స్ Sq.yd రూ. 2000/- మరియు ఫామ్ ల్యాండ్ Sq.yd రూ.1500/- అగ్రికల్చర్ ల్యాండ్స్ కలవు. ఫోన్: 91542 33332 [V-791076]

■ నర్సీపట్నం - బలిఘట్టం శ్రీరామ్‌నగర్ లే అవుట్‌లో 195 గజాలు రెండు రోడ్ల కార్నర్ 40 ఫీట్ రోడ్ రెడీటు కన్‌స్ట్రక్ట్ & లంకెలపాలెం - అనకాపల్లి మధ్య మారెడిపూడి జంక్షన్‌లో హైవేకి ఆనుకొని 656 గజాలు నార్త్ ఫేసింగ్. ఫోన్ : 98851 66445 [V-797100]

■ అనకాపల్లి పట్నంలో AMAL కాలేజ్ జంక్షన్ సమీపంలోని రత్నగిరి హిల్స్‌లో VUDA ఆమోదించిన లే-అవుట్‌లో ఓపెన్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. ఫోన్ : 94925 91341 [V-780438]

■ అతివేగంగా అభివృద్ధి చెందుతున్న భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి అతి చేరువలో అద్భుతమైన ఆఫర్‌తో ఉడా ప్లాట్స్ 80% బ్యాంక్ లోన్స్ కలవు. ఫోన్ : 99516 11123, 79896 33055 [V-11627]

■ విజయనగరం అయినాడ జంక్షన్ 5వ బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటి 200 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ ఇంటి స్థలం అమ్మకమునకు కలవు. ఫోన్ : 94625 55999 [V- 2952]

■ గాజువాక, చినగంట్యాడలో 1200 చ॥గ॥ 900 చ॥అ॥ ప్లాట్స్, కృష్ణానగర్ 80గ॥, 75గ॥, 150 గ॥, 180గ॥ సైట్స్, 26 లక్షలకే 3 ఫ్లోర్స్, 36లక్షలకే 3 ఫ్లోర్స్ 80 లక్షలకే 180 గ॥ బిల్డింగ్స్ కలవు. SVR: 90008 15178 [V-11631]

■ తగరపువలసలోని చిట్టివలస జ్యూట్ మిల్ సమీపంలో 123 చ.గజాల ఉత్తర ముఖం కలిగిన ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్రదించండి: 6281715679, 8897570953 [WB-47467]

RENT

■ 3 BHK Flat for Rent, KSR Appartments, Opposite Rythubazar, Sitammadhara, Contact Cell : 7702969113, 9440343795. [C-777480]

SITE FOR DEVELOPMENT

■ గాజువాకలో లక్ష్మీకాంత్ బ్యాంక్‌సైడ్ E/F 400 చ॥గ॥ స్థలం Sale / Development నకు కలదు. ఫోన్ : 98499 17258 / 99894 34857 [V- 796976]

SALE OR DEVELOPMENT

■ Kasimkota North Facing-2 పోర్షన్స్ ఇల్లు (3 సెంట్స్) మరియు 3 సెంట్లు ఖాళీ స్థలంతో జాతీయ రహదారికి 50 మీటర్లు దగ్గరలో కలదు. సంప్ర : 86395 44410, 63030 79416 [V- 786704]

TO - LET

■ Flat For Rent : 3 BHK 1355 Sft, E/F Semi Furnished 24 Hours Water Supply with Carparking at BETHEL TOWER Sector-1, MVP Colony. Ph : 81060 94720 [V- 786710]

Services

ASTROLOGY

■ శ్రీసాయి దుర్గ జ్యోతిష్యాలయం 8 సం॥లు స్థిరంగా ఉన్నారు. ప్రేమ, పెళ్లి, వశీకరణ, అనారోగ్య, వ్యాపార, సంతానం మీ ఎటువంటి సమస్యలకైనా కొద్దిరోజుల్లో పరిష్కారం. SR మాల్ ప్రక్కన కొత్త గాజువాక. 7702201190. [W-788991]

BUSINESS OFFER

■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్టును అందిస్తుంది.వ్యక్తిగత,విద్య,టేక్‌ఓవర్ అగ్రికల్చర్ ఏజెంట్‌కావలెను.DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఖర్చులు, ✆ 9773917835. [T-1261198]

FUNCTION HALL

■ Siva Rama Gardens & Function Hall with A.C Rooms for Daily Rent basis at Dorathota to Bheemili Road. Cont : 79958 81655 [V- 904]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11574]

IRON CENTERING FOR RENT

■ 1) Alro Spans, 2) Alro Props, 3) Iron Centering Sheets. Contact : 93987 37346 [V- 11847]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & లక్ష్మయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 797119]

■ సాయి హోంకేర్ & ఓల్డేజ్: వృద్ధులకు, పేషంట్లకు అన్ని రకముల సేవలకు 24 గం. అటెండర్స్‌ను పంపగలము. (ఆయాలు, అటెండర్స్ కావలెను జీ+భో+వ (ఫ్రీ) ✆ 7569630177, 9398866009. [B-1206329]

SECOND SALE

■ స్కూల్స్ మరియు కాలేజీలకు అవసరమైన విద్యార్థులు క్లాసురూములో చదువుకునే మంచి నాణ్యమైన పాత బెంచీలు అమ్మబడును. ఫోన్ : 9100069416, 92487 13330 [G-5030]

Wanted

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు డాక్యుమెంట్ కలెక్షన్ మేనేజర్స్, ప్రొసెసింగ్ మేనేజర్స్, బ్రాంచ్ మేనేజర్స్, టెలీకాలర్స్, రిసెప్షనిస్ట్, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ M/F కావలెను. వయస్సు : 28 సం॥లు లోపు, జీతం : 20K to 30K, భోజనం వసతి కలదు. ఫోన్: 70956 48206 [V- 786713]

■ NET / XEROX Operator. Part / Full Time. Attractive Salary. Sai Net, Shop No.46, RTC Complex, Dwarakanagar, VSP-16. Ph : 95536 77279, 90009 20204 [V- 2379]

■ విజయవాడలో ఇంటివద్దనే వుండి పేషెంట్‌లను /పెద్దవారిని చూసుకొనుటకు అనుభవం వున్న M/F కేర్ టేకర్స్ / నర్సులు కావలెను. రూమ్+భోజనం + మంచి జీతం ✆ 91608 35559, 78158 35561 [B-623]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 91777 36926. [M-1233774]

■ ఓలా, ఉబర్‌లో తిప్పుటానికి అనుభవం గల డ్రైవర్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ఫోన్ : 98481 99401 [V- 11633]

■ Wanted Industrial Electricians* ఇండస్ట్రీ ఎలక్ట్రీషియన్‌లు కావలెను. ఫోన్ : 73861 49349 [V- 11616]

■ బ్యూటీషన్ కోర్సు : బ్యూటీ అడ్వాన్స్ కోర్స్, Nail ART, మేకప్ కోర్సెస్ కూడా నేర్పించి సర్టిఫికేట్ ఇవ్వబడును. ఫోన్ : 83746 02666, 99633 57389 [V- 797121]

■ గ్రీటింగ్ & గిఫ్ట్ షాపులో పనిచేయుటకు. 2-లేడీస్, 20 సం॥లోపు వారు కావలెను. జీతం : 8,000/- టూ 15,000/-. సిరిపురం, విశాఖపట్నం. ఫోన్: 91774 91548 [V- 797120]

■ Leading Shipping Company Need Female Receptionist at Vizag. Qlf : Any Degree. Languages : English, Hindi, Telugu. Ph : 90525 00079, 81222 97974 [V- 786712]

■ టిఫిన్ సెంటర్‌లో పనిచేయుటకు దోస మరియు ఇడ్లీ మాస్టర్ కావలెను. సంప్రదించండి : 98487 09850, 91828 28978 [V- 797173]

■ Wanted Female Receptionist to Work in a Educational Institution. Contact : 90599 10102 [V- 2384]

■ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్యాషియర్, బెల్ బాయ్స్, వెయిటర్స్ కావలెను. సంప్ర : 92462 34599 [V-3005]

■ సెక్యూరిటీ, హౌస్ కీపింగ్, ఫీల్డ్ సూపర్ వైజర్లు కావలెను. అర్హత : MBA. డిగ్రీ, RSR, ఓల్డ్ విమల్ షాప్‌పై 3వ ఫ్లోర్, CMR - జగదాంబ రోడ్డు, వైజాగ్. వాట్సప్ : 77029 59468, ఫోన్: 87904 11889 [V- 1381]

■ వైజాగ్ సిటీలో ప్రముఖ బ్యూటీ సెలూన్ నందు పనిచేయుటకు 30 సం॥లు లోపు మహిళలు కావలెను. అనుభవం అవసరం లేదు. వసతి సౌకర్యం కలదు. అర్హత : ఇంటర్. జీతం : 20,000/-. ఫోన్: 76720 38239 [V-797116]

■ Wanted Tutors for Maths, Physics, Chemistry (1st to 10th) ECE, EEE, MECH, CIVIL, CSE, Chemical at Pendurthi, Chinamushidiwada. Ph : 91107 23438 [V- 797169]

■ సేల్స్ ప్రమోటర్స్ (స్త్రీ/పు) జీతం : 15వేలు + ఇన్సెంటివ్స్, వయస్సు : 18+ అర్హత : ఇంటర్ + హెల్పర్స్ : (స్త్రీ/పు) కావలెను. జీతం : 10వేలు. వయస్సు : 18+, అర్హత : 10పాస్. సాయి మొబైల్ సెంటర్, దాబాగార్డెన్స్, వైజాగ్. ఫోన్ : 70134 33911 [V-786709]

■ Wanted Telecallers For IFB Franchaise Salary : 8k . Freshers Can Also Apply. Location : MVP Colony. Ph : 97019 98628, 80081 19307 [V- 797163]

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. Qlf : 10th - PG. జీతం : 22వేలు + ఇన్సెంటివ్స్ (నో ఏజ్ లిమిట్స్) ట్రైనింగ్ సపోర్ట్ ఇవ్వబడును. ఫోన్ : 95151 12828 [V- 797166]

■ వైజాగ్‌లో 20 సం॥ నిరంతరంగా కొనసాగుతున్న ప్రముఖ కంపెనీకి కొత్తగా Branches ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥లు పైబడిన M/F, House Wifes, Rtd Persons, Managers కావలెను. Sal : Incen. అందించబడును. ఫోన్: 95737 58578 [V-2991]

■ సీతమ్మధారలో గల మెడికల్ షాపులో ఫుల్ టైమ్ పనిచేయుటకు 2 సం॥లు మెడికల్ రిటైల్‌లో అనుభవం గల సేల్స్ బోయ్స్ / సేల్స్ గర్ల్స్ కావలెను. ఫోన్ : 98665 39693 [V-11835]

■ సెక్యూరిటీగార్డులు కావలెను : RTC కాంప్లెక్స్ / గాజువాక ఏరియాల్లో పనిచేయుటకు. జీతము : 12,000/- + రూమ్ కలదు. సంప్ర : 81795 52684, 63007 25191 [V- 2972]

■ భాష్యం ఫార్మసీ మందుల షాపులో పనిచేయుటకు 5సం॥ మందులషాపు అనుభవం గల ఫార్మసిస్టులు కావలెను. లోకేషన్ మద్దిపాలెం వడ్లపూడి HPకాలనీ విశాఖపట్నం✆ 7013849601, 8985528819 [G-8489]

■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ.జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843 [B-1239062]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1255218]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 18K. ఫోన్: 9160900024/9640400073. [HA-1168]

■ హైదరాబాద్ హాస్టల్‌లో పని చేయుటకు వంట మాస్టర్ ఫ్యామిలీ, టిఫిన్ మాస్టర్ ఫ్యామిలీ, కటింగ్ మాస్టర్ ఫ్యామిలి & సర్వీసు బాయ్స్ కావలెను. మంచి జీతం+భోజనం+వసతి సంప్ర: 9949633117. [H-787927]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో నర్సులు, కాంపౌండర్స్, లేడీ సూపర్‌వైజర్స్, ఆయాలు, భార్యాభర్తలు & గార్డెన్ వర్క్ ఆవులను చూసుకొనుటకు కావలెను. ఫోన్ : 8391036931, 9246585901. [HA-13030]

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా నాలుగు లైన్లు రూ.475/- అదనపు లైను రూ.100/- + 5% జి.ఎస్.టి. అదనం

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.